# జనవరి - 2014

# రాశిఫలాలు

## మేషరాశి

**మొదటి వారం :** ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంటుంది. అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వ్యవహారాలు నిదానంగా పూర్తి చేస్తారు. నిత్యం జిల్లేడు వత్తులతో దీపారాధన చేయడం వలన సమస్యలు కొంతవరకు తీరతాయి. కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. రాజకీయ, కళారంగాల వారికి ప్రోత్సాహంగా ఉంటుంది. క్రయ విక్రయాలలో తొందరపాటు వద్దు. వివాదాలకు దూరంగా ఉండండి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. దైవదర్శనం చేసుకుంటారు. నిత్యం హనుమాన్ చాలీసా పఠించండి.

**రెండవ వారం :** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. జీవితభాగస్వామి నుండి సహాయం అందుకుంటారు. వివాదాలకు దూరంగా ఉండడం అన్ని విధాలా శ్రేయస్కరం. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో మంచిమార్పులు ఉంటాయి. వివాహ యత్నాలు సాగిస్తారు. షేర్లు భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి కొంత వరకు మెరుగుపడుతుంది. విందు,వినోద కార్యక్రమాలలో పాలు పంచుకుంటారు.

**మూడవ వారం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. పనులలో పురోగతి ప్రయత్న కార్య సిద్ధి లభిస్తుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఋణబాధలు చాలా వరకు తీరతాయి. కొత్త బాంధవ్యాలు ఏర్పడతాయి. శత్రువులు ప్రయోజనాలను ఆశించి మీతో తాత్కాలిక మిత్రత్వానికి రాజీ యత్నాలను సాగిస్తారు. వ్యాపారస్తులకు రొటేషన్లు బాగుంటాయి. నిష్కారణమైన చికాకులు పోతాయి. సన్మాన సత్కారాది కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. నిత్యం నాగసింధూరం ధరించండి.

**నాలుగవ వారం :** ఇతరులను గుడ్డిగా నమ్మిపోసపోయే సూచనలు గోచరిస్తున్నాయి. వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో స్వల్పమైన ఒడిదుడుకులు చోటు చేసుకుంటాయి. సహనానికి పరీక్షలు ఎదురవుతాయి. క్రయవిక్రయాలను సాగిస్తారు. సోదర వర్గం వలన లబ్ధి పొందుతారు. స్థిరాస్తులను కొనుగోలు చేయాలనే ఆలోచనలు బలపడతాయి. ఎక్కువగా ఇతరుల నుండి సలహాలను, సూచనలను పాటిస్తారు. ఋణాలు ఇవ్వడం తీసుకోవడం రెండూ అనుకూలంగా పరిణమించవు. గ్రహణ జాగ్రత్తలు పాటిస్తూ.... నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి. రుద్రకవచం పఠించడం మంచిది.

# ఫిబ్రవరి - 2014
# రాశిఫలాలు
## మేషరాశి

**మొదటి వారం :** పెన్షన్ తాలూకూ వ్యవహారాలు సానుకూల పడతాయి. వాహనాలను అతివేగంగా నడుపుతారు. ఇది మంచిది కాదు. విదేశీ వస్తువులను కొనుగోలు చేస్తారు. ఇతరులతో సంభాషించే టప్పుడు భాషాపరమైన ఇబ్బందులు ఏర్పడతాయి. న్యాయరంగంలోని వారికి అనుకూలత. స్పెక్యులేషన్‌లో నష్టపోకపోవడమే లాభంగా పరిణమిస్తుంది. ప్రేమ వ్యవహారాలు వివాదాస్పదం కాకుండా జాగ్రత్తలు వహించండి. వారాంతంలో లాభం చేకూర్చే ప్రయాణాలను గ్రహస్థితి సూచిస్తోంది. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. శతృవర్గం యొక్క కుట్రలను తిప్పికొడతారు. హెచ్చుతగ్గులు సాగినా పనులకు ముప్పు వాటిల్లదు.

**రెండవ వారం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ఓర్పు,నేర్పులతో ముందుకు సాగుతారు. నిత్యం నాగసింధూరం ధరించడం అన్ని విధాలా శ్రేయస్కరం. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి. చర్చల్లో పురోగతి ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఒడిదుడుకులు కొంతవరకు తీరతాయి. ఉద్యోగంలో స్వల్ప మార్పులు చోటు చేసుకుంటాయి. కళారంగాలలోని వారికి విదేశీ పర్యటన అవకాశాలు లభిస్తాయి. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. విందు, విందు వినోదాలలో పాల్గొంటారు.

**మూడవ వారం :** ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఆర్థిక పసిస్థితి మెరుగుపడి కొంత వరకు ఋణాలను తీరుస్తారు. నూతన అవకాశాలు కలిసి వస్తాయి. దూర ప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. క్రయవిక్రయాలలో ఆలోచించి ముందుకు సాగడం చెప్పదగిన సూచన. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. రాజకీయ పారిశ్రామిక రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. నూతన వస్తు,వస్త్రాలను కొనుగోలు చేస్తారు. ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు వుంటాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**నాలుగవ వారం :** ఆశించిన బాంక్ ఋణాలు మంజూరవుతాయి. విద్యార్థినీ విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది. వాయిదా పద్ధతులలో భూమి కొనుగోలు చేసే సూచనలు. జీవితభాగస్వామితో ఏర్పడిన విభేదాలు సమసిపోతాయి. ఉన్నతాధికారుల మెప్పును అందుకొనే విధంగా కార్యదక్షతను కనబరుస్తారు. మేలు చేకూర్చే అవకాశాలు దరికి చేరతాయి. నేర్పుగా అందిపుచ్చుకోండి. లాటరీల వంటివి లాభించవు. తలనొప్పి లేక వెన్నునొప్పి విసుగు పుట్టిస్తుంది. ఇన్‌కంటాక్స్ వంటివి సకాలంలో చెల్లించడం మేలు. ఇష్టదైవం సన్నిధిలో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. వ్యాపార పురోభివృద్ధి బాగుంటుంది.

# మార్చి - 2014
# రాశిఫలాలు
## మేషరాశి

**మొదటి వారం :** కోపతాపాలకు దూరంగా ఉండండి. ఆర్థిక విషయాలలో ఒడిదుడుకులు ఎదురైనా అధిగమిస్తారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఆరోగ్య, వాహనాల విషయంలో మెలకువ అవసరం. లక్ష్మీతామర వత్తులతో నిత్యం ఇష్టదైవం సన్నిధిలో దీపారాధన చేయండి. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయగలుగుతారు. దూర ప్రయాణాలలో నూతన మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత ఆశించిన స్థాయిలో ఉంటుంది. . షేర్లు, భూముల క్రయవిక్రయాలలో తొందరపాటు వద్దు. కుటుంబ సభ్యుల  నుండి సహాయ, సహకారాలు పొందుతారు.

**రెండవ వారం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసు కుంటారు. సంఘంలో విశేష గౌరవం లభిస్తుంది. సన్నిహితుల నుండి ముఖ్యమైన విషయాలు తెలుసుకుంటారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. భూ సంబంధ విషయాలలో నూతన ఒప్పందాలు చేసుకుంటాయి.  వృత్తి, వ్యపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు బదిలీల సూచన. రాజకీయ పారిశ్రామిక రంగాల వారికి యోగదాయకమైన కాలం. శుభకార్యాలలో పాల్గొంటారు. శుభప్రసంగాలతో కాలం గడుపుతారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**మూడవ వారం :** చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఇంటా,బయటా అనుకూలంగా ఉంటుంది. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ఆప్తుల నుండి కీలక విషయాలు తెలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు హోదాలు దక్కుతాయి. రాజకీయ కళారంగాల వారికి సన్మానాలు. ధన, వస్తు,లాభాలు పొందుతారు. చర్చల్లో పురోగతి. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. సోదరులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. నూతన వస్తు, వస్త్ర, వాహనాలను కొనుగోలు చేస్తారు.

**నాలుగవ వారం :** మీకన్నా ఉన్నత శిఖరాలలో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకుంటారు. పోటీ తత్వాన్ని పెంచుకుంటారు. అదృష్టాన్ని ఏమాత్రం నమ్ముకోరు. బౌన్స్అయిన చెక్కులను గ్రహించడం గాని, మీరు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అవడం గానీ జరిగే సూచనలు ఉన్నాయి. చికాకును కలిగి ఉంటారు. లిటిగేషన్ వ్యవహారాలలో తలదూరుస్తారు. అయితే నష్టపోరు. బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తారు. ప్రయోజనాలను ఆశించి కొందరు స్వార్ధ బుద్ధితో మీతో స్నేహాలను చేస్తారు. కోర్టు తీర్పులు వాయిదాలలో ఉండడం ఆలోచింప చేస్తుంది. నిత్యం మీరు సుదర్శన కవచం పఠించడం తులసికోటలో నీరు పోయడం మంచిది. దూరప్రాంత విషయాలు అనుకూలంగా ఉంటాయి.

# ఏప్రిల్ - 2014
# రాశిఫలాలు
## మేషరాశి

**మొదటి వారం :** తనఖాలు, మొండిబాకీలు వంటి ఆర్థిక అంశాలపైన దృష్టిని సారిస్తరు. కొంత పురోభివృద్ధిని కనబరుస్తారు. సంతానంలో వచ్చే మంచి మార్పులు మానసిక సంతోషానికి కారణం అవుతాయి. పరపతిని, పలుకుబడి ఉపయోగించి పనులు చక్కదిద్దుకుంటారు. నడుపుతున్న వ్యాపారాలకు అనుబంధ సంస్థలను స్థాపించాలనే ఉన్నతమైన ఆలోచనలు చోటు చేసుకుంటాయి. కార్యరూపాన్ని ఏమాత్రం సంతరించుకోవు. వ్యసనాలకు దూరంగా ఉండగలుగుతారు. ముఖ పరిచయస్తుల ద్వారా ఉపకరించే విషయాలను తెలుసుకుంటారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**రెండవ వారం :** సకుటుంబంగా శుభకార్యాలలో పాల్గొంటారు. మీ మాటను అందరూ గౌరవిస్తారు. అయితే ఒక వర్గంతో అభిప్రాయభేదాలు చోటు చేసుకుంటాయి. న్యాయ నిపుణులతో సలహాలను, సంప్రదింపులను సాగిస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. వాహనం కొనుగోలు సూచన. కొత్తవిషయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాసను కనబరుస్తారు. డాక్యుమెంట్స్‌లో జరిగే మార్పులు మీకు అనుకూలంగా పరిణమిస్తాయి. గతంలో ఆగిన నిర్మాణపు పనులు ప్రారంభిస్తారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వలన లబ్ది పొందుతారు. నిత్యం నాగసింధూరం ధరించండి.

**మూడవ వారం :** పార్ట్‌టైం జాబ్ వర్కులు లభిస్తాయి. నలుగురిని కలుపుకొని సమిష్టి కృషిని సాగించి లబ్ది పొందుతారు. వ్యాపారస్తులు కొత్త పెట్టుబడుల విషయంలో తగు జాగ్రత్తలు వహించవలసి ఉంటుంది. ఆరంభశూరత్వం కలిగి ఉంటారు. క్రిందపడినా మీదే పై చేయిగా సాగాలని మొండిపంతం పడతారు. ఉద్యోగస్తులకు అనుకూలంగా ఉంటుంది. పుకార్లను విని నిజమని భ్రమిస్తారు. రాజకీయనాయకులతో స్నేహాలు మరింతగా బలపడతాయి. దేవాలయ సందర్శనం చేసుకుంటారు. చెవి,ముక్కు, గొంతు సంబంధి ఇబ్బందులు చోటు చేసుకుంటాయి. గృహం, లేక గృహోపకరణాల మరమ్మత్తులను సాగిస్తారు.

**నాలుగవ వారం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. కుటుంబంలో ప్రశాంతత లోపించకుండా జాగ్రత్త వహించడం చెప్పదగిన సూచన. సహోద్యోగులతో మెల కువగా ఉండండి. ఎవరో చేసిన పనికి మీపై నిందలు పడే సూచనలు ఉన్నాయి. మొహమాటానికి పోయి మధ్యవర్తిత్వం చేయవలసి రావచ్చు. ఇది ఎంత మాత్రం లాభించే అంశంకాదు. గృహనిర్మాణము, భూసంబంధిత వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి. మీరు అనుకున్న చిన్నచిన్న పనులే, పదేపదే త్రిప్పుటకు, శ్రమకు గురి చేస్తాయి. నిత్యం సర్వ రక్షాచూర్ణంతో స్నానమాచరించడం మేలు. వాహనాలు నడిపేటప్పుడు మెలకువలు పాటించండి

# మే - 2014

# రాశిఫలాలు

# మేషరాశి

**మొదటి వారం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పనులు సకాలంలో పూర్తి చేయగలుగు తారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. కుటుంబంలో నూతన బాధ్యతలను సక్రమంగా నిర్వ హిస్తారు. శ్రమకు తగిన ఫలితం పొందుతారు. దూరపు బంధువులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు.వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధిని సాధిస్తారు. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. నూతన విద్యా,ఉద్యోగ అవకాశాలు పొందుతారు.స్థలాలు,గృహం కొనుగోలుయత్నాలు సాగిస్తారు

**రెండవ వారం :** ఉన్నత విద్యా అవకాశాలు కలిసి వస్తాయి. కొత్త స్నేహాలు వృద్ధి చెందుతాయి. కీడెంచి మేలెంచమన్న విధంగా వ్యవహరిస్తారు. పెట్టుబడులు లాభిస్తాయి. అలంకారం పట్ల మక్కువ చూపుతారు.ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేస్తారు. ఉన్నతాధికారు లతో సఖ్యత మరింత పెరుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలను అందుకుంటారు. తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యవారాలపైన దృష్టిని సారిస్తారు. గృహం  కొనుగోలు సానుకూల పడుతుంది. ఏ పనినైనా పూర్తిగా చేసేవరకు ఇతరు లకు తెలియనివ్వకండి. నిత్యం అష్టమూలికా తైలంతో లక్ష్మీతామర వత్తులను ఉంచి దీపారాధన చేయండి.

**మూడవ వారం :** ప్రయాణాలు అలసటకు గురి చేస్తాయి. ప్రభుత్వపరమైన కార్యక్రమాలు సానుకూల పడతాయి. వెండిబంగారం వంటి విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు. వ్యక్తిగత కుటుంబ సభ్యుల ఆరోగ్యంపైన దృష్టిని సారిస్తారు. విదేశాలలోని మీ వారి ఉన్నత స్థితి, వారు మీపట్ల కనబరిచే ఆదరాభి మానాలు మిమ్మల్ని సంతోషపరుస్తాయి. ఒక వర్గంతో ఏర్పడిన విభేదాలను సర్దుబాటు చేసుకోవడానికి రాయబారాలను సాగిస్తారు. మధ్యవర్తుల వలన లబ్దిని పొందుతారు. కుటుంబ సభ్యుల ప్రోద్బలం వలన ఒకరికి అయిష్టంగానే ఆర్థిక సహాయం చేయవలసి వచ్చే సూచనలు గోచరిస్తున్నాయి.

**నాలుగవ వారం :** విందు, వినోదాలు, విహారయాత్రలతో కాలాన్ని గడుపుతారు. పెరుగుతున్న ధరవరలు, రాబడివంటి ఆర్థిక అంశాలు ఆలోచింపచేస్తాయి.సంతాన క్షేమాన్ని వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొంత ధనాన్ని వారి పేరు మీద మదుపు చేస్తారు. వృత్తి, ఉద్యోగాల పరంగా మీ స్థాయి పెంపొందుతుంది. వ్యాపారస్తులకు లాభాలు రొటేషన్ల రూపంలో ఉంటాయి.  అరచేత వైకుంఠం చూపి మిమ్మల్ని మోసగించాలనుకునే వారు భంగపడతారు. కట్టుదిట్టమైన ప్రణాళికలను రూపొందించుకోగలుగుతారు. స్పెక్యులేషన్ లాభిస్తోంది వివాహాది శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

# జూన్ - 2014
# రాశిఫలాలు
## మేషరాశి

**మొదటి వారం :** ఆర్థిక లావాదేవీలు అంతంతమాత్రంగా ఉంటాయి. శత్రువులు, సమస్యలను సృష్టించినా అధిగమిస్తారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. నూతన పెట్టుబడుల విషయంలో తొందరపాటు వద్దు. నిత్యం తెల్లజిల్లేడు వినాయకున్ని పూజించండి. ఉద్యోగులు విధి నిర్వహణలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. బాధ్యతలను కొంతవరకు తీర్చుకోగలుగుతారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలను అందుకుంటారు. రాజకీయ, కళారంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. నిత్యం గృహంలోనూ వ్యాపార కేంద్రంలోనూ అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగిన సూచన.

**రెండవవారం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది.వివాదాలు తొలగిపోతాయి.గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. వృత్తి,వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.షేర్లు, భూముల క్రయవిక్ర యాలలో లాభాలు పొందుతారు. వాహన యోగ సూచన. దీర్ఘకాలిక ఋణాలను కొంతవరకు తీర్చ గలుగుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మంచికిపోయి ఒక సందర్భంలో చెడ్డవారు అవుతారు. నేర్పు, ఓర్పు నైపుణ్యాలను కలిగి ఉంటారు. ఆలోచనలు మెరుగైన దారిలో ఉంటాయి.

**మూడవ వారం :** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. వ్యవహారాలు అనుకూలిస్తాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఆశ్రమాలను సందర్శిస్తారు. స్థలాలు, గృహం, వాహనాలు కొనుగోలు చేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి. ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెందుతుంది. వృత్తి, వ్యాపారాలు ముందుకు సాగుతాయి. అన్నింటా మీదే పై చేయిగా ఉంటుంది. ఉద్యోగులకు పదోన్నతులు. రాజకీయ, కళారంగాల వారికి సన్మానాలు, షేర్లు, భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. బంధువుల నుండి శుభవార్తలు వింటారు. స్వల్ప ధనలాభ సూచన.

**నాలుగవ వారం :** ఎంతటి తెలివిగలవారైనా ఒక సందర్భంలో తెలివి తక్కువ నిర్ణయాలు తీసుకొంటారనటానికి కావలసిన ఉదాహరణలు ఈ వారం మీ అనుభవంలోనికి వస్తాయి. కుటుంబ సభ్యులతో ఐకమత్యత ఏర్పడుతుంది. మీకు సహాయ సహాయ సహకారాలు అందించే వారే ఎక్కువగా ఉంటారు. స్కాలర్‌షిప్‌లు లభిస్తాయి. అరుగుదల లోపిస్తుంది. వస్తుభద్రతకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. ఋణాల మీద వడ్డీలు తగ్గించుకోవడానికి చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి. ప్రయాణాలలో ఏర్పడే కాకతాళీయ పరిచయాలు లాభిస్తాయి. ఉన్నతమైన వర్గం స్నేహాలు చిగురిస్తాయి. దూరప్రాంతాలలోని మీ వారి క్షేమ సమాచారం తెలుస్తుంది.

# జూలై - 2014
# రాశిఫలాలు
# మేషరాశి

**మొదటి వారం :** మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. అనుకున్నది సాధిస్తారు. ఇంటాబయటా అనుకూలంగా ఉంటుంది. విలువైన వస్తువులు, వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. మీ ప్రతిభాపాట వాలు వెలుగులోకి వస్తాయి. గృహనిర్మాణ యత్నాలు సాగిస్తారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. కార్యాలయంలో నూతన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారు. రాజకీయ, కళారంగాల వారికి యోగవంతంగా ఉంటుంది. షేర్లు, భూముల క్రయ విక్ర యాలలో లాభాలు పొందుతారు. కుటుంబ సభ్యులను కలిసి సంతోషంగా గడుపుతారు.

**రెండవ వారం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖు లతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రయత్నాలు పురోగతిలో ఉంటాయి. ఋణబాధలు తొలగుతాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. పాత బాకీలు వసూలవుతాయి. ఆప్తుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. దూరపు బంధువుల నుండి ధన,వస్తులాభం పొందుతారు. పోటీ పరీక్షలు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. జీవిత భాగస్వామి నుండి సలహాలు స్వీకరిస్తారు. భూమి కొనుగోలు యత్నాలు సాగిస్తారు.

**మూడవ వారం :** ప్రయాణాలు, క్రయవిక్రయాలు, ముఖ్యమైన పనులలో నిదానం అవసరం. ప్రారంభించ బోయి వ్యాపారాలు లేక నూతన కార్యక్రమాలకు కావలసిన పనురులను సమకూర్చుకోగలుగు తారు. అయితే పనులు నిదానంగా సాగుతాయి. మంచి వారు ఎవరో! చెడ్డవారు ఎవరో! గుర్తించడం కష్టసాధ్యంగా పరిణమిస్తుంది అధికంగా శ్రమించవలసి రావడం వలన శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు. వ్యాపారస్తులకు అనుకూలమైనకాలం కాదు. అన్ని రంగాలలోని వారు నిదానమే ప్రధానమన్న విధంగా నడచుకోవడం మంచిది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**నాలుగవ వారం :** స్వల్ప ఒడిదుడుకులు ఏర్పడినప్పటికీ అవలీలగా అధిగమిస్తారు. ఆహార, ఆరోగ్య సూత్రాలను పాటించడం, వివాదాలలో జోక్యం చేసుకోకపోవడం మంచిది. విదేశీయాన ఉద్యోగ అవకాశాలు లభించే సూచనలు ఉన్నాయి. అనవసర విషయాలతో కాల యాపన చేస్తున్న సన్నిహిత వర్గానికి హితవు పలుకుతారు. వృత్తి, ఉద్యోగాల పరంగా ఉన్నతాధి కాలుతో మాట పట్టింపులు చోటు చేసుకుంటాయి. శుభకార్యాలలో, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఒక కొత్త ప్రణాళికను రూపొందించుకొని తదనుగుణంగా నడచుకుంటారు. అష్టమూలికా తైలంతో లక్ష్మీతామర వత్తులను ఉంచి దీపారాధన చేయడం చెప్పదగిన సూచన.

# ఆగస్టు - 2014
# రాశిఫలాలు
## మేషరాశి

**మొదటి వారం :** ముఖ్యమైన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఇంటాబయటా అనుకూలంగా ఉంటుంది. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. కోర్టు కేసుల నుండి బయటపడతారు. మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకుంటారు. పాత మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. వృత్తి, వ్యాపారా లు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగులకు బదిలీల సూచన. వాహనాలు, స్థలాలు, గృహం కొనుగోలు యత్నాలు సాగిస్తారు.

**రెండవ వారం :** జీవితభాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరింపబడతాయి. ఆశించిన బదిలీ లేక ఉద్యోగపరమైన ఉన్నతిని గ్రహస్థితి సూచిస్తోంది. అయితే తీసుకునే నిర్ణయాలు గొప్పగా ఉండవు. నిష్ణాతుల సలహాలను పరిగణలోనికి తీసుకోవడం మంచిది. ఇతరులకు కీలకమైన బాధ్యతలను అప్పగించండి. 'పేనుకు పెత్తనం ఇస్తే తలంతా కొరికిందన్న చందంగా' ఉంటుంది. సోదరీ వర్గాన్ని ఆదరిస్తారు. కుటుంబ బాధ్యతలను వృత్తి, వ్యాపారాదులను సమపాళ్ళలో సమర్థించుకోగలుగుతారు. అధిక ధనవ్యయాన్ని కలిగి ఉంటారు. నిత్యం హనుమాన్ చాలీసా పఠించండి.

**మూడవ వారం :** నూతన పరిచయాలు పెరుగుతాయి. వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆర్థిక పరిస్థితిమెరుగ్గా ఉంటుంది. ఇతరుల నుండి సహాయం అందుకుంటారు. వివాదాలకు దూరంగా ఉండడం చెప్పదగిన సూచన. కోర్టు కేసుల నుండి బయటపడతారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. అవకాశాలు కలిసి వస్తాయి. కొత్త పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి. చాకచక్యంగా వ్యవహరించి క్లిష్టమైన పనులు సైతం పూర్తి చేస్తారు. దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది.

**నాలుగవ వారం :** తరతమ భేదం లేకుండా నలుగురిని కలుపుకొని కార్యక్రమాలను జయప్రదం చేస్తారు. ప్రత్యర్థుల వ్యూహాలను ప్రతివ్యూహాలను అమలు పరుస్తారు. లీజులు, పొడిగింపబడతాయి. ఎడ్డెమంటే! తెడ్డెమనే వారి వాలన చికాకులు ఏర్పడతాయి. విద్యాసంబంధమైన లోన్లు లభిస్తాయి. రాయబారాలు, మధ్యవర్తిత్వాలు, పంచాయితీలు సాగిస్తారు. దీర్ఘాలోచనలు చోటు చేసుకుంటాయి. మీ సహజశైలికి విరుద్ధంగా ఒక పనిని చేస్తారు. ఎదుటివారికి వాగ్దానం చేసేటప్పుడు మీ పరిమితులను పరిగణలోనికి తీసుకోండి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# సెప్టెంబరు - 2014
# రాశిఫలాలు
## మేషరాశి

**మొదటి వారం :** ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకోవడానికి సమాయత్తమవుతారు. కొత్త వారితో పరిచయాలు ఏర్పడతాయి. ఇంట్లో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. భూవివాదాలు తీరి లబ్ధి పొందు తారు. ఋణాలు కొంత వరకు తీరతాయి. పనులు అనుకున్న రీతిలో పూర్తి కాగలవు. నూతన కార్యక్రమా లకు శ్రీకారం చుడతారు. పాత బాకీలు వసూలవుతాయి. ఇంటర్వ్యూలలో పాల్గొంటారు. వాహన సౌఖ్యం పొందుతారు. మంచి చెడులను వివరించి చెప్పే పెద్దలు,వృద్ధుల సలహాలు మేలును చేకూరుస్తాయి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం చెప్పదగినది.

**రెండవ వారం :** కొత్త పరిశ్రమలు, సంస్థలు ప్రారంభిస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సంఘంలో గౌరవం, పలుకుబడి పెరుగుతుంది.ఆర్థికాభివృద్ధి బాగుంటుంది. నూతన పెట్టుబడులకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. అరుదైన ఆహ్వానాలను అందుకుంటారు. దూరపు బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. చర్చాగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. భూముల వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. మానసిక వత్తిడి అధికంగా ఉంటుంది.

**మూడవ వారం :** గణితంలోని లోపాలను వెలుగు చూస్తాయి. వృద్ధాశ్రమాలు వాటి నిర్వహణ బాధ్యతలను చేపట్టవలసి రావచ్చు. చట్టపరమైన చిక్కుల నుండి బయటపడగలుగు తారు. అనుమానాలు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవడం మంచిది. ఇందువలన ప్రయోజనాలు దెబ్బతినకుండా అభిప్రాయభేదాలకు తావులేకుండా ఉంటుంది. నూతన భాషలను అభ్యసించాలనుకునే మీ అభిలాష నెరవేరుతుంది. రాజకీయ వేత్తలతోటి పరిచయాలు ఉపకరిస్తాయి. చర్చలు ఫలవంతంగా సాగుతాయి. కాగల కార్యం గంధర్వులే తీర్చారన్న విధంగా ఒక పని అనాయాసంగా సానుకూల పడుతుంది.

**నాలుగవ వారం :** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ముఖ్యమైన కార్యక్రమాలు నెమ్మదిగా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. అప్రయత్నంగా అవకాశాలు కలిసి వస్తాయి. పెట్టుబడులకు తగిన సహాయం లభిస్తుంది. సన్నిహితుల నుండి ధన, వస్త్ర, లాభాలు పొందుతారు. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలను కుదుర్చుకుంటారు. ఇంటర్వ్యూలు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

# అక్టోబరు - 2014
# రాశిఫలాలు
## మేషరాశి

**మొదటి వారం :** అదృష్టాన్ని ఎక్కువగా నమ్ముతారు. అలాగని చేతులు కట్టుకుని ఊరికే కూర్చోరు.ప్రింటింగ్ స్టేషరీ వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. చెవి,ముక్కు గొంతు సంబంధింత సమస్యలు చోటు చేసుకొంటారు. ఆహ్వానాలు ఇరకాటంలో వేసే విధంగా ఉంటాయి. సహోద్యోగులతో మెలకువగా మెలగండి. ఆదరిస్తారనుకున్న వారు మిమ్మల్ని నిరుత్సాహపరుస్తారు. స్వయం కృషి పట్టుదలతో ప్రయోజనాల పరిరక్షణకు ఉపక్రమిస్తారు. మానవతా విలువలు, దేశభక్తి, దేశరాజకీయాల వంటి వాటిపైన చర్చలను, సంభాషణలను సాగిస్తారు. ఆత్మీయులలో ఏర్పడిన అంతర్గత విభేదాలు తలనొప్పిగా పరిణమి స్తాయి. ఎవరికి సర్ది చెప్పలేని పరిస్థితి నెలకొంటుంది.

**రెండవ వారం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. కొత్త మిత్రుల ద్వారా సహాయ సహకారాలు అందుకుంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమవుతాయి. ఆస్తి వ్యవహారాలలో ఏర్పడిన వివాదాలు తొలగి ఊరట చెందుతారు. అప్రయత్న కార్యసిద్ధి దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలను అందుకుంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. విదేశీ పర్యటనా అవకాశాలు లభిస్తాయి. ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేసి ముందుకు సాగుతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మూడవ వారం :** తరచూ చికాకులు కలిగించే పనులను సానుకూల పరచుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు. క్రమశిక్షణకు అధికప్రాముఖ్యతనిస్తారు. పాతస్నేహాలు, పరిచయాలు మరింత బలపడతాయి. శత్రువర్గంపై విరుచుకుపడతారు. కాలంతో సమానంగా పరుగుపెట్టవలసి వస్తుంది. జీవితాన్ని ఒక కొత్తకోణంలో చూస్తారు. స్వయం ఉపాధి పథకాలు కామధేనువు వలే ఉపకరిస్తాయి. ముక్కుమీద కోపం తంటాలు తెచ్చిపెడుతుంది. అవగాహనా రాహిత్యం వలన కొన్ని సందర్భాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. సంతానం కళాసాహిత్య రంగాలలలో రాణించే సూచనలు గోచరిస్తున్నాయి.

**నాలుగవ వారం :** కార్యాలయంలో మీ శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఊహించని ఆహ్వానాలను అందుకుంటారు. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపు తారు.ఆర్థిక పరమైన లావాదేవీలను పొందుతారు. నూతన పెట్టుబడులకు తగిన లాభాలను పొందుతారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. రాజకీయ కళారంగాల వారికి యోగదాయకంగా ఉంటుంది. సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# నవంబరు - 2014
# రాశిఫలాలు
## మేషరాశి

**మొదటి వారం :** విలాసవంతమైన జీవితాన్ని గడపాలనుకుంటారు. ఊహించని ఒడిదుడుకులను ఒక సందర్భంలో మీలో ధైర్యానికి మీరే ఆశ్చర్యపోతారు. ధనాదాయ మార్గాలను మెరుగుపరచుకోవడానికి విదేశాలకే వెళ్ళనవసరం లేదని భావిస్తారు. రాని మొండిబాకీలపైన దృష్టిని సారిస్తారు. వాహనం కొనుగోలు సూచనలు గోచరిస్తున్నాయి. స్నేహితులకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు. వ్రాత పూర్వక ఒప్పందాలలో, ఆర్థిక వ్యవహారాలలో మధ్యవర్తిగా వ్యవహరించక పోవడం ఉత్తమం ఎంతోకాల్‌గా మీరు అనుకుంటున్న విధంగా ఒక కొత్త గ్రంథ రచనకు పూనుకుంటారు.

**రెండవ వారం :** పెట్టుబడులకు తగిన లాభాలను పొందుతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. విద్య, ఉద్యోగ అవకాశాలు కలిసి వస్తాయి. గృహం, వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. ఉద్యోగులకు పదోన్నతుల సూచన. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. జీవితభాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. రాజకీయ కళారంగాల వారికి యోగదాయకంగా ఉంటుంది. నిత్యం అష్టమూలితా తైలంతో ఇష్ట దైవం సన్నిధిలో దీపారాధన చేయడం చెప్పదగిన సూచన. భవిష్యత్తు గురించి ఎక్కువగా యోచిస్తారు.

**మూడవ వారం :** గోప్యతకు ప్రాధాన్యతనిస్తారు. మీలోని సృజనాత్మకత గుర్తింప బడుతుంది. దైనందిన జీవింలో మార్పులు గోచరిస్తున్నాయి. ఆపేక్షల కన్నా ధనానికే ప్రాముఖ్యతనిస్తున్న వర్గం వలన మానసిక అప్రశాంతత చోటు చేసుకుంటుంది. వైద్యరంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. లౌక్యం లోపించకుండా జాగ్రత్తలు తీసుకుంటే ఈ వారం మీకు మేలు చేకూరుతుంది. తమగొప్పలు చెప్పుకుంటూ విసిగించేవారు మీకు తారసపడతారు. మానసిక వత్తిడి నుండి బయటపడటానికి వినోద కార్యక్రమాలకు ప్రాముఖ్యతనిస్తారు. రహస్య ప్రయాణాలు చేసే సూచనలు ప్రకటనలు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా వలన లబ్ది పొందుతారు.

**నాలుగవ వారం :** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. చిరకాల ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. గృహం,స్థలాలు,వాహనాల కొనుగోలుయత్నాలు సాగిస్తారు.నూతన వ్యాపారాలు,సంస్థ లు ప్రారంభిస్తారు. ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్దిని పొందుతారు. ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. రాజకీయ,కళారంగాల వారికి విదేశీ పర్యటనలు ఉంటాయి.షేర్లు,భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. కుటుంబంలోని పెద్దల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తారు. విదేశాలలోని సన్నిహితులతో ఫోన్ ద్వారా క్షేమ సమాచారం తెలుసుకుంటారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# డిసెంబరు - 2014
# రాశిఫలాలు
## మేషరాశి

**మొదటి వారం :** సరికొత్త నిర్ణయాలు తీసుకుంటారు. అమలు పరచడానికి కావలసిన సహచర సిబ్బందిని సమకూర్చుకుంటారు. విలాసవంతమైన వస్తువులను కొనుగోలు చేస్తారు. మీ తండ్రి సమకాలీనులను కలుసుకుంటారు. ప్రధానంగా కుటుంబ అవసరాలపైన దృష్టిని సారిస్తారు. ఏదయినా ఛమత్కారం జరిగి అధికలాభాలు కలగాలని ఊహాలోకాలలో విహరిస్తారు. మానసిక వేదనకు ఏమాత్రం తావివ్వరు. మిమ్మల్ని అంచనా వేయడం మీ సన్నిహిత వర్గానికి కూడా కష్టసాధ్యంగా పరిణమిస్తుంది. సంఘంలో ఆకర్షణా బిందువుగా ఉండాలనుకుంటారు. నిరంతర కృషిని సాగిస్తారు.

**రెండవ వారం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు లాభిస్తాయి. పెట్టుబడులకు తగిన లాభాలను పొందుతారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. వృత్తి,వ్యాపారాలలో స్వల్ప ఒడిదుడుకులు తప్పవు. పారిశ్రామిక రంగాల వారికి లాభదాయకంగా ఉంటుంది. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటం చెప్పదగిన సూచన. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. నిత్యం ఎర్రవత్తులు అష్టమూలికా తైలంతో కలిపి దీపారాధన చేయడం చెప్పదగిన సూచన.

**మూడవ వారం :** నైతిక బాధ్యతలను విస్మరించారు. ఎక్కడా విమర్శలకు తావివ్వరు. అంతర్లీనమైన వేదాంత ధోరణిని కలిగి ఉంటారు. వైజ్ఞానిక రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. వృత్తిపరంగా తెలియని విషయాలను తెలుసుకుంటారు. నిరాడంబరతకు ప్రాముఖ్య మిస్తారు. ఒకమంచి పనికి గాను విరాళాలను ఇస్తారు. ఆధ్యాత్మికత పట్ల శ్రద్ధను అధికంగా కనబరుస్తారు. సంతానానికి కూడా సనాతన సాంప్రదాయాలపైన ఇష్టతను చేకూర్చడానికి గాను ప్రయత్నిస్తారు. ఉద్యోగ వ్యాపారాలు అనుకూలమైన బాటలో ఉంటాయి. చిన్నచిన్న విషయాలకు కూడా ఎక్కువగా స్పందిస్తారు. కొత్తపరిచయాలు ఏర్పడతాయి.

**నాలుగవ వారం :** ప్రయాణాలకు అనుకూలమైన సమయం కాదు. కళాసాహిత్య సాంస్కృతిక సినీరంగాలలోని వారు వ్యూహాత్మకంగా వ్యవహరించడం మంచిది. ప్రకృతి వైద్యం పట్ల మక్కువ చూపుతారు. జీవితభాగస్వామితో స్వల్ప విభేదాలు ఏర్పడతాయి. సంతానానికి పెంపుడు జంతువులను బహుమతిగా ఇచ్చే సూచనలు ఉన్నాయి. కృషి పట్టుదల అధికంగా కలిగి ఉంటారు. గతంలో దూరమైన వారు తిరిగి మీకు చేరువ అయ్యే సూచనలు ఉన్నాయి. సెల్ఫ్‌డ్రైవింగ్‌లో జాగ్రత్తలు మెలకువలు అవసరం.నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.